బ్రహ్మస్థితి నుండి విశ్వమునకు, మానవునకు అనేక ఆత్మప్రమాణ స్థితులు, లెవెల్స్, అరూప, రూప స్థితులు కలవు. పై లెవెల్‌లోని వెలుగులు, శబ్ద సామూహిక ఉత్పత్తి స్థానముగా ఏర్పడును. అనగా ప్రతి క్రింది లెవెల్ పైలెవెల్ యొక్క సామూహిక స్థితిగా ఉన్నది. అందువలన విశ్వమును macro cosm "సమిష్టి" అని అన్నారు. పైలెవెల్‌లోని etheric level ఆ లెవెల్‌కు స్థూల స్థితిగా, మరియు క్రింద లెవెల్‌కు గర్భాశయముగా నున్నదని అనవచ్చును. ఆ ఈథరిక్ లెవెల్ యోని నుండి క్రింది లెవెల్ ఉద్భవించును. అనగా 100వ గ్రేడులో 10వ గ్రేడు ఈథరిక్. వందవ గ్రేడు నుండి 10వ గ్రేడ్ వచ్చినది. మానవుని మూలము అయిన బ్రహ్మస్థితి నుండి స్థూలము వరకు విశ్వములో మాదిరిగనే పై లెవెల్స్‌లోని స్థితుల సామూహికత్వము, లెవెల్స్, మొదలగునవన్ని కలవు. ఇదికాక మానవుని ఆవరణలోనికి విశ్వములోని ప్రతిచిన్న స్థితి యొక్క ఆనవాళ్ళు చొచ్చుకొని వచ్చినవి. ఇది కూడా స్థూలము నుండి బ్రహ్మము వరకు ఒక చిన్న సైజు విశ్వముగా నున్నది. అందువలన దీనిని micro cosm "వ్యష్టి" అని అన్నారు. మానవునిలోని చైతన్యము విశ్వములోని చైతన్యమునకు కూడా పోలికలు కలవు. ఇవి రెండూ పరిణామ క్రమములో పురోభివృద్ధి పొందుచున్నవి.

ఈ విశ్వమును macro cosm అని మానవుని micro cosm అని అంటారు. అందువలననే మానవునికి మూలము అయిన ఆత్మతత్వమును "microbe" అని నామకరణము



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 12

చేసినారు. micro మూల అంతరాత్మ ప్రమాణములో 1/1000000 వంతు ప్రమాణము గా (be) ఉన్నటు వంటిది microbe. మూలప్రమాణము కోట్ల grade లో ఉన్నది. ఈ విశాల విశ్వములోని ప్రతి స్థితి సూక్ష్మాతి సూక్ష్మముగా మానవ ఆవరణ (micro cosm) లో ఘనీభవించి ఉన్నది. మానవ ఆవరణ అయిన micro cosm ను, దాని మూలస్థితి అయిన, దానికి ఆధారము అయిన దాని ఆత్మ విభాగమును macro cosmతో పెనవేసుకొని అవిభాజ్యముగా నున్న దానిని macro cosm నుండి విడగొట్టి, micro cosm ఆవరణలోని macro cosm యొక్క సూక్ష్మాతి సూక్ష్మస్థితులుగా ఘనీభవించిన వాటిని వివిధ పద్ధతులతో లేకుండాచేసి micro cosm లోని ఆత్మ ప్రమాణమును ఉద్ధరించి పూర్ణస్థితిని ఇచ్చుటకు కావలసిన సంకల్పములను సంకల్పములు జరుగుటకు కావలసిన సామర్ధ్యమును పొందుటకు, క్రమ పద్ధతిలో లక్ష్యసిద్ధిని సాధకునకు పొందుపరచుటకు ఈ యోగము ఏర్పరచబడినది.

యత్భావం తత్భవతి అనే నానుడి ప్రకారము micro cosmలోని "నేను" (me) అనే ఆత్మ విభాగము తనకు తానుగా ఏ ఏ పరిస్థితుల నుండి తనకు స్వతంత్రత కావలయునో మాష్టరు గారి యోగములో చెప్పబడిన నామములలో ఉన్నది. అవి అర్ధము అయిన ఆసంకల్పము మనము చేసుకొనుచూ ఆనామమును ప్రాక్టీస్ చేయవచ్చును. ఆ సంకల్పము ప్రకారము ఆభావము సిద్ధించును. ఆ స్థితి ఈ సంకల్పము చేసిన ఆత్మకు వచ్చును.

నేను ఇది కాదు, ఇది కాదు, అనుకొనుచూ ఆత్మ స్థితిని తెలుసుకొనుట పూర్వ యోగముల పద్ధతి. ఇది సామాన్య మానవులకు ఆచరణ సాధ్యము కాదు. అందువలన మాష్టరుగారు micro cosm గానున్న నా ఆవరణలో "me" యొక్క ఈ స్థితి (నామములో చెప్పబడిన భావము) నా ఆవరణ నుండి బహిర్గతము కావాలి అని ఒక్కొక్క నామము ద్వారా సంకల్పించుట జరుగును. అది నెరవేరినది లేనిది మనము సాధన చేయునప్పుడు working ను గమనించిన గ్రహించవచ్చును. నామము చేసినప్పుడు working జరిగి, ఎలాంటి working జరగని స్థితికి చేరుటవలన ఆ నామ లక్ష్యము నెరవేరినట్లుగా గ్రహించాలి.

ఈ విధముగా మాష్టరు గారి యోగము చేయవలెనన్న ఆ నామములలో చెప్పబడిన విషయములను తెలుసుకొనుట అవసరము. ఈ నామములలో వాడబడిన పర్యాయ పదముల వివరణ తెలుసుకొనవలెనన్న మాష్టరు గారి లిటరేచర్‌ను అవగాహన చేసుకొనవలెను.

ఈ విశాల విశ్వము (macro cosm) కు మానవ ఆవరణ అయిన micro cosm కు మూలము పరమాత్మ. దానిని మాష్టరు గారు Origin అన్నారు. పరమాత్మ నుండి మానవుని వరకు ఆత్మ పొందిన వివిధ దశలు వాటి విన్యాశముల గురించి master's notes and master's literature నందు కలదు. ఈ విషయములను గురించి తెలుసుకొనుటకు ప్రత్యేక



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 13

ప్రయత్నము అవసరము. ఆయన వాడిన పర్యాయ పదములను సాధారణ అర్థములలో ఆలోచించగూడదు. మాష్టరు గారు వాడిన పదములను తెలుసుకొంటకు ఋషి ఉపనిషత్తులను మనకు అందించిన విధానమును అనుసరించుట అవసరము. అందు వలననే కాబోలు మాష్టరు గారు mediums ను "thou art Rushees" అని అన్నారుట. ఆ మాట ద్వారా వారికి గల బాధ్యతను గుర్తుచేసారా అని అనిపిస్తుంది.

ప్రతి పదములోని వాటి ప్రత్యేకార్థమును ఉపనిషత్ పద్ధతిలో ఉపదేశకుని ప్రక్కన ఉండి తెలుసుకొనుచున్నట్లుగా ఋషి ధర్మమును గుర్తుంచుకొని ఋషి బాధ్యతను నిర్వర్తించి masters notes ను అవగాహన చేసుకొనుట అవసరము.

**ఉదాహరణ :** vacuum, vacant, empty ఈ మూడు పదములు స్థూలముగా ''ఖాళీ'' అనే ఒకే అర్థమును సూచించును. ఆ మూడు మాటలను మాష్టరు గారు ఒక్కొక్క పదమును ఒక ప్రత్యేక స్థితికి మాత్రమే వాడినారు.

ఒక అవ్యక్త స్థితి వ్యక్తస్థితి అయిన రూపముగా ఏర్పడవలెనన్న కుండలినీలోని పదార్థము కుండలినీ ఆవరణ బయటకి రావలయును. కుండలినీలోని ఆవరణ energy, ether, air, ulans లతో ఉండును. రూపము ఏర్పడునప్పుడు అవి కుండలిని ఉపరితలమునకు energy తో కలసి వచ్చును. అందువలన కుండలినీలో ఖాళీ అగును. ఆ విధముగా ఖాళీ అయిన ప్రదేశమును "vacuume" అని అన్నారు. Scientist ల విశ్లేషణ కుండలినీ వరకు జరుగలేదు కాబట్టి వారు vacuume is

source of Energy అని అన్నారు. వారికి అవగాహన అయిన vacuum లో కుండలినీల స్థితి కలదు కాబట్టి, కుండలినీలలో energy ఉండబట్టి వారికి అలాంటి అవగాహన వచ్చినది.

కుండలినీ అనేది ఒక గోళాకార అణువుకంటే అతి సూక్ష్మ స్థితి. అది త్రీ డైమెంషనల్‌గా దిగ్బంధన, వాయుబంధన చేయబడునట్లుగా తయారుచేయబడిన ఆవరణ. దానిని 4th dimention ద్వారా అవ్యక్త స్థితి నుండి నింపినప్పుడు దానిని సంపూర్ణముగా నిండనీయక దానిలోని కొంత భాగము ఇంక నింపబడకుండా ప్రతి ఘటించు స్తలమును vacant అన్నారు.

Empty అనే పదమును ఆత్మచే ఒక సారి నింపబడి, దానిని తనలోనికి గ్రహించగా ఉన్న ఖాళీ space ను empty అని వాడారు.

అదే విధముగా "not" అనగా కాదు అని సామాన్య అర్థము. "not" అనగా సున్న "0" అనే అర్థము కూడా కలదు. 0,1,2,3, ....9 , 10, 20, 30, .......90, ఆత్మ యొక్క grade (ప్రమాణము)ను కొలచు కొలమానముగా వాడినారు. ఆత్మ (light or force) ఒక space ను సంపూర్ణముగా పూరించి ఉన్న స్థితులను తెలుపుటకు పైన పేర్కొన్న అంకెలను వాడినారు. అలాంటి సంపూర్ణ ప్రమాణములో అతి తక్కువ పూర్ణ ప్రమాణ స్థితిని "Not grade (ప్రమాణము) అని వాడినారు. సున్న కంటే తక్కువ ప్రమాణములోని ఆత్మ స్థితులను fractional grades అని అన్నారు. అవి space లను సంపూర్ణముగా పూరించలేవు.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 14

తమదైన space లను కలిగి ఉండలేవు. కానీ తమయొక్క round about on కదలిక వలన తమది లాగా భావించగల ఆవరణను కలిగి ఉంటవి. తమ ఆవరణలో వాటి చలన వేగము కంటే అధిక వేగము గల మరియొక ప్రమాణము యొక్క ప్రమేయమును ఆపలేవు. అందువలన తమ ఆవరణ pure గా ఉండలేదు. వేదములలో చెప్పబడిన ఆత్మస్థితి వివరణకి ఈ యోగములో చెప్పబడిన ఆత్మస్థితుల వివరములకు గల తేడా ఇక్కడి నుండియే మొదలు. ఈ విధమైన సూక్ష్మదర్శనము ఈ యోగము ద్వారా చేయబడినది. ఒక పూర్ణ ప్రమాణము నుండి అలాంటి పూర్ణప్రమాణములను విడుదల చేసినను లేక ఒక పూర్ణ ప్రమాణమునకు అలాంటి పూర్ణప్రమాణములు ఎన్ని కలసినను పూర్ణ ప్రమాణ స్థితి మారదు. ఇదే విషయమును "ఈశావాస్యోపనిషద్" నందు ఈ క్రింది విధముగా చెప్పిరి.

ఓం పూర్ణం ఇదం పూర్ణాత్ పూర్ణం ఉదచ్యతే
పూర్ణస్య పూర్ణం ఆదాయ పూర్ణం ఏవ అవశిష్యతే

ఆ పరమాత్మ పూర్ణము. సృష్టి జగత్తు పూర్ణము. ఈ పూర్ణ జగత్తు ఆ పూర్ణ పరమాత్మ నుండి ఏర్పడినది. ఆ పూర్ణ పరమాత్మ నుండి పూర్ణ జగత్తును తీసినను ఆ పరమాత్మ పూర్ణముగనే ఉండును.

ఈ విషయము స్థూలముగా సరి అయినదిగనే కనిపించును. కానీ పరమాత్మ మొదలు సృష్టి జగత్తు వరకు గల ఆత్మ ప్రమాణముల స్థితి గతులను వివరముగా మన మాస్టర్స్ నోట్స్

నందు కలదు. ఆత్మ స్థితులను సూక్ష్మముగా గమనించిన అలాంటి పూర్ణ ఆత్మస్థితులు.

0, 1, 2, 3, 4, ...................... 9

0, 10, 20, 30, 40, ................ 90

0, 100, 200, 300, 400, ............ 900

..................................................

..................................................

.................................... crores grade

ఈ విధముగా వివిధ ఆత్మప్రమాణములలో గలవని మన యోగశాస్త్రము చెప్పుచున్నది.

'0' సున్న కంటే తక్కువ ప్రమాణ స్థితి గల ఆత్మ విభాగము తన quarter bet అయిన అక్షరమాల నుండి ఒక quarter (అనగా సున్న అయిన ఒక పూర్ణపరిధిలో 1/4 భాగము)తో ఈ దేహనిర్మాణ కారక ఆత్మ ఉన్నదని మన యోగశాస్త్రము చెప్పుచున్నది. అదే విధముగా 10 నుండి 20 మధ్యనగల ఆత్మ ప్రమాణము గాని మరియొక పూర్ణ సంఖ్యల మధ్యస్థ ఆత్మ ప్రమాణములు, తోక చుక్కల ఆత్మ ప్రమాణములు అయి ఉండ వచ్చును.

ప్రస్తుత quarter ఆత్మ ప్రమాణముతో జరుగు రూపనిర్మాణ ప్రక్రియతో కూడిన micro cosm గాగల ఆవరణలో చిక్కుబడి పోయిన ఆత్మ ప్రమాణమును తన cosmos గాగల ఆవరణ నుండి ఉద్ధరించి దానిని పూర్ణప్రమాణ ఆత్మస్థితి సంకల్పము



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 15

ద్వారా దాని యొక్క మిగిలిన మూడు 1/4 ప్రమాణములతో అనుసంధాన పరచి సంపూర్ణ స్థితిని ఏర్పరచి, ఆ ఆవరణను pure గా ఉండునట్లు చేసి ఆ ఆవరణలోని ప్రాణముతో, energy తో, ether తో రూప నిర్మాణము చేయుటకు అవసరమైన పరిస్థితులను సమకూర్చుటకు ఒక క్రమబద్ధ శాస్త్రీయ పద్ధతిని ఈ యోగము పొందుపరచినది.

మన యోగ శాస్త్రము అంతా మాష్టర్స్ నోట్సు నందు కలదు. ఆ శాస్త్రము పనిచేయవలసిన విధానమును Master C.V.V. గారు ఇచ్చిన regulations, adjustments, courses నందు కలదు. మాష్టరు గారు ఈ యోగ శాస్త్రమును ఒక స్వతంత్రమైనదిగా పరిపూర్ణముగా ఏర్పరచినారు. అందువలననే ఇతర యోగములను ఈ యోగముతో కలిపి చేయవద్దని నారు. అనగా ఒక మానవుని పరిపూర్ణ మానవునిగా తీర్చిదిద్దుటకు అవసరమైన అన్ని విషయములను ఇందులో పొందుపరచ బడినవి. లక్ష్యసిద్ధికి ఈ యోగమును, ప్రాపంచిక అవసర ములకు ఇంకొక యోగమును చేయవలసిన అవసరము ప్రస్తుత పరిణామ క్రమమునకు అడ్డుపడకుండా ఈ యోగము నడపబడుతుంది అని మాస్టరు గారి చెప్పిరి. అనగా ప్రస్తుత పరిణామ క్రమములో జరుగవలసిన, సాధకుడు ఇహము నందు నిర్వర్తించవలసిన అన్ని కార్యక్రమములను సజావుగా నిర్వర్తించుకొనుచు ఈ యోగ లక్ష్యమును సిద్ధించుకొనవచ్చును. దానికి కావలసిన అన్ని ఏర్పాట్లు ఈ యోగ ప్రక్రియ యందు

ఇవ్వబడినవి. అవి ఏవిధముగా ఇవ్వబడినవో తెలియనందు వల్ల ప్రస్తుత సాధకులు ఇతర యోగములను దీనితో మిళితము చేసి చేయుచున్నారు. దాని వలన ఒక బండికి కట్టిన ఎద్దులు రెండూ ఒకటి ఒకవైపుకు, రెండవది రెండవ వైపునకు లాగి ఆ బండి ఎటూ కదలని స్థితిలో పడి దాని ప్రయాణము ఆగిపోయి ఘర్షణ ఏర్పడునట్లుగా బండి వంటి సాధకుని ఆవరణను రెండు వ్యతిరేక ఫోర్స్‌లకు గురిచేసిన భ్రష్టుపట్టుట మినహా ఏమి జరుగును?

విశ్వ ప్రణాళికలో భాగము అయిన మన ప్రస్తుత దేహము యొక్క మెమొరాండంను అనగా రాశీచక్రము ప్రతిపాదించిన బాధ్యతలను, మనము పొందవలసిన సుఖదుఃఖములను, ఈతిబాధలను, యదాతథముగా నిర్వర్తించుటకు కావలసిన శక్తి సామర్థ్యములను ఈ యోగమును చేసుకొనుచూ పొందవచ్చును. యోగ లక్ష్యమును క్రమేపి పొందుచూ రాశీచక్రము ద్వారా భౌతికముగా పొందవలసిన అన్ని స్థితులను పొందుచూ తగు రక్షణతో ఈ యోగమును చేసుకొనుటకు ఒనరులను పొందు పద్ధతులు ఈ యోగ మార్గమున అమర్చబడినవి. అవి తెలుసుకొని ఈ యోగమును మాత్రమే ప్రత్యేకముగా చేసుకొనుట మంచిది. మన పరిస్థితులకు అనువైన పద్ధతులను మన గైడ్ ద్వారా గ్రహించి ఆచరించుట మంచిది.

మాస్టర్ సి.వి.వి. యోగము ఒక పరిపూర్ణ శాస్త్రీయ పద్ధతిలో ఏర్పరచిన యోగ శాస్త్రమని గుర్తించి ఆ శాస్త్రములో ఏమి



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 16

చెప్పబడినదని, దానిని అవగాహన చేసుకొనుట ఎట్లా అని ఆలోచన చేసి ఈ యోగమును చేయుట ఉత్తమము.

ఈ విషయములను ఇప్పటివరకు స్థూలముగా వివరించుట జరిగినది. కొంతవరకు సూక్ష్మముగా చర్చించిన విషయము తేలిక పడును అని ఇంకొంచము ఉదాహరణ సహిత అవగాహనా ప్రయత్నము చేసెదను.

శాస్త్రము అనగా ఉన్నదానిని ఒక క్రమపద్ధతిలో అవగాహన చేసుకొనుట. అవగాహన చేసుకొన్న వాటిని సూత్రీకరించుట. సూత్రీకరించిన వివిధ విషయములను అనుసరణలో పెట్టి ఉపయోగించుకొనుట. సూత్రీకరించిన విషయములను మన లక్ష్యసిద్ధికి వాడుకొనుట జరుగవలెను.

**శాస్త్ర విషయములు :**

1. నీరు పల్లమునకు ప్రవహించును.
2. ఎత్తులో ఉన్న నీటికి అది ఉన్న ఎత్తును బట్టి దానిలో శక్తి నిబిడీకృతమై ఉండును.
3. ఆ శక్తిస్థాన శక్తి (potential energy) మరియు చలనశక్తి (kinetic energy) ఈ రెండింటి మొత్తము ఒక స్థిర కొలమానము.
4. ఈ రెండు శక్తులు స్థితినిబట్టి ఒకటి ఇంకొకటిగా మారును.

**ఉపయోగపెట్టు విధానము :** ఎత్తున ఉన్న నీటికి డాం కట్టి వాటి స్థాన శక్తిని చలనశక్తిగా ఉపయోగించి యంత్ర శక్తి గాను ఆ తరువాత విద్యుత్ శక్తిగా మార్చి ఉపయోగించుకొనుట మన అందరికీ తెలిసిన విషయమే.

ఇదే విధముగా

1) మన micro cosm లోగల వివిధ లెవెల్స్‌లోగల ఆత్మ విభాగములు వాటి వాటి స్థితిని బట్టి వాటి ఆవరణలు రంగును కలిగి ఉన్నవి.

2) రంగు దాని దారుఢ్య స్థితిని తెలియచేయును.

3) స్థూలములోని ఆత్మ Red Colour కిరణములను వెదజల్లును. దాని సామర్థ్య స్థితి 5 H.P. అనగా స్థూలములోని ఆత్మ ఆవరణలోని కిరణ సముదాయమును ఏదేని లక్ష్యముతో (సంకల్పముతో) ఒక విషయము మీద కేంద్రీకరించిన ఆ విషయమును 5 h.p. సామర్థ్యముతో సానుకూల పరచ ప్రయత్నము జరుగును.

4) స్థూలము నుండి మహాపరనిర్వాణ వరకు గల వివిధ లెవల్స్ నందు గల ఆత్మ విభాగముల సామర్థ్యము లెవల్‌కు 5 h.p. చొప్పున పెరుగుచూ M.P.N. లెవెల్‌లోని ఆత్మ సామర్థ్యము 35 H.P. కి చేరును.

5) M.P.N. లెవెల్‌లోని ఆత్మ వెలుగులను స్థూల ఆత్మ ఆవరణలోని ఒక విషయము మీద కేంద్రీకరించిన ఎంతటి ఫలితము వచ్చునో చెప్పనవసరము లేదు.

6) అదే మన system లోని ఆత్మ మూలము అయి సున్న గ్రేడ్ నుండి కేంద్రీకరించిన జరుగు విషయమును గురించి ఆలోచించిన గ్రహించగలరు.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 17

7) ప్రతి లెవెల్‌ను సంపూర్ణముగా vacant లేకుండా సున్న గ్రేడ్ ఫోర్స్‌తో నింపి లెవెల్స్‌ను లేకుండా చేయుట ఈ యోగ ప్రత్యేకత.

8) సున్న గ్రేడ్ తన పూర్తి సామర్థ్యమును అతి తక్కువ లెవెల్‌లో చలన సామర్థ్యముగా పనిచేసి ప్రక్షాళన చేయుట ఈ యోగ పద్ధతి.

9) Highest Level లో consolation స్థితిలో స్థబ్దత (inertia) గా నున్న ఆత్మ యొక్క "స్థితి శక్తి" ని క్రింది లెవెల్స్‌లో వాడుకొనుట ఈ యోగ ప్రత్యేకత.

సాధారణముగా పై లెవెల్స్‌లోని ఫోర్స్ క్రింది లెవెల్స్‌కు రావలెనన్న పై లెవెల్స్ ఒకదాని తువాత ఒకటిగా నింపబడి క్రింది లెవెల్‌కు రావలెను. ఆ విధముగా కాక ఏ లెవెల్‌లోని ఫోర్స్ అయినను దాని క్రింది ఏ లెవెల్‌నైనను సరాసరి నింపు పద్ధతి ఈ యోగము నందు ఇవ్వబడినది.

స్థూలమునుండి బ్రహ్మస్థితి వరకు మన system లో గల ఆవరణలోని ప్రతి చిన్న ఆత్మ ప్రమాణమును పలకరించి పని చేయించుకొనుట ఈ యోగ విధానము. అందులకు ప్రతి స్థితికి నామకరణము చేసి పిలిచిన పలుకునట్లుగా చేసి వాటితో communication, correspondence, orders, hint, focussing, beating మొదలగు ప్రక్రియలకు స్పందించునట్లుగా చేసి ఒక క్రొత్త యోగ విధానమును ఏర్పరచిరి. ఈ యోగ విధానము నంతటిని వారు Preparatory cources గా మనకు ఇచ్చి

ఉన్నారు. ఈ కోర్సులన్నియు సిస్టం అయిన micro cosm లోని physical నుండి బ్రహ్మ స్థితి వరకు కావలసిన కేంద్రములను, సోర్స్‌లను ఆవరణలను ఏర్పరచి వాటిని మనము నిర్దేశించిన పద్ధతిలో పనిచేయునట్లుగా ఒక ప్రణాళికను ఏర్పరచిరి. ఇలాంటి అద్భుతమైన క్రియావిధానమును ఇంతవరకు ఏ యోగము చెప్పి ఉండలేదు.

"నేను" యొక్క మూలము అయిన బ్రహ్మం ఆవరణలోని శాశ్వత అణు నిర్మాణముతో నూతన మానవ నిర్మాణము చేయుట ఈ యోగ లక్ష్యము. సత్యము, నిత్యము, అమృతము, నిర్మలము, పరిపూర్ణము అయిన ఆనందమయ బ్రహ్మములను నిత్యనివాసులుగా బ్రహ్మ లోకమున ఏర్పరచుట ఈ యోగ లక్ష్యము.

ఇలాంటి అవగాహన కొరకు masters literature లోని శాస్త్రీయతను తెలుసుకొని యోగ లక్ష్యసిద్ధికి కావలసిన సంపూర్ణ భావమును పొందిన ఆ భావము ద్వారా ఆ భావప్రాప్తి లభించును.

మన యోగము ఉపనిషత్తుల కంటే ఏవిధముగా సూక్ష్మముగా వివరించినదో గమనించుదాము.

| **ఉపనిషత్తుల ప్రకారము** | **మన యోగము ప్రకారము** |
|---|---|
| 1) విశాల విశ్వాత్మ అయిన పరమాత్మ తన సంకల్పముతో అసత్ (అవ్యక్తము)లో పలు విధములుగా తనకు తాను వ్యక్తీకరించుకొనెను. వ్యక్తీకరించుకొనబడిన మొదటి స్థితని ఈశ్వర స్థితిగా చెప్పిరి. ఈశ్వరస్థితికి లింగభేదము లేదు. దీనినే బ్రహ్మము అని అన్నారు. ఈశ్వరునిలో పరమాత్మ అంతర్భూతముగా ఉన్నది. | 1) పరమాత్మను Big bigining లేక origin అన్నారు. ఆరిజిన్‌లో వివిధ ప్రక్రియలు జరిగి (individuality) స్వభావముతో కూడిన ఆత్మ ఉత్పత్తి జరిగినది. ఉత్పత్తి అయిన ఆత్మ స్వభావ తీవ్రత (ocult) సంపూర్ణ స్తబ్దత అయిన ecult ను తొలచుకొని తన దైవ ఆవరణను ఏర్పరచుకొనెను. దానిని specific అన్నారు. స్పెసిఫిక్‌కు లింగ భేదము లేదు. |
| 2) ఈశ్వరస్థితిలోని పరమాత్మ తీవ్రతల భేదములను తెలుపలేదు. | 2) స్పెసిఫిక్‌లోని ఆత్మ ప్రమాణమును తెలిపిరి. అవి రెండు రకములు.<br>1) crores x crores grade (macro cosm),<br>2) crores x 1 grade (micro cosm) |
| ఈశ్వరత్వమునకు మూడు స్థితులు కలవు. అవి సృష్టి, స్థితి, లయములు అని చెప్పబడినది. పరమాత్మ అన్ని దిక్కులలో ప్రకాశించును. అనంతముగా | ఈ రెండు రకముల ఆత్మ ప్రమాణములు అనంతములుగా అనంత స్వభావములుగా ఆరిజిన్ నుండి ఉద్భవించినవి. ప్రతిదీ తన లోపల బయట energy ని, ప్రాణము |



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 18

నుండి జ్యోతిర్మయిగా ఆధార పురుషుడిగా నుండును. పరమాత్మ నిర్గుణుడుగా చెప్పబడినది. పరమాత్మ ఒక్కడే సత్యము.

3) ప్రాణ ఏవిధముగా వచ్చి-నది చెప్పలేదు. ప్రాణమునకు విద్యుత్ శక్తి ఉన్నట్లు గుర్తిం-చింది.

ను, ఈథర్‌ను, ఉత్పత్తి చేయ గలవు. ప్రతి specific కు మూడు స్థితులు :

1) Autobiographic సహజ జీవనిర్మాణ స్థితి.

2) Authentic యదార్థత, విశ్వసనీయత :

3) authoritative అధికార-త్వము. ఈ మూడు స్థితులకు 12 లక్షణములు చెప్పబడినవి. పరమాత్మకు స్పెసిఫిక్‌కు మధ్యన 13 నిర్గుణ స్థితులు చెప్పబడినవి. స్పెసిఫిక్‌ల ప్రమాణ బేధములతో cutoff లు అనగా ఒకదానితో ఇం-కొకదానికి సంబంధము లేకుండా ఉన్న పరిస్థితి చెప్పబడినది.

3) That become the other. Light యొక్క రెండవ స్టేజి reflected light. పరమా-త్మ నుండి వచ్చిన ఆత్మ లేక



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 19

4) ఆదిలో సత్, అసత్‌లు ఒక దానిలో ఒకటిగా అవ్యక్తముగా, స్తబ్దతగానున్నవి. సత్ అసత్‌తో కలియుట వలన అసత్ 4 రకములుగా వ్యక్తపడినది.

1) మారునటువంటిస్వభావము

2) అభావము-ఉన్నది తరు-వాత లేకపోవుట

3) అన్యోన్యభావము-ద్వంద్వ స్థితి

వెలుగు లేక ఫోర్స్ రిఫ్లెక్ట్ అయిన దానిని ప్రాణా అన్నారు. ప్రాణమునకు 5 లక్షణములు చెప్పినారు.

1) ఓషధ శక్తి - medical power 2) చికిత్స - heal -ing flash, 3) పై లెవెల్స్‌కు నెట్టు సామర్థ్యము - higher jumples, 4) మూల గ్రాహ్య స్థితి - root of common sensary, 5) విద్యుత్ శక్తి - electric every flash.

4) Ecult అసత్ లక్షణములను ఈ క్రింది విధముగా గుర్తిం--చిరి. సత్, అసత్ కలియుట వలన ఈ క్రింది లక్షణములు రాలేదు. అసత్, సత్ అయిన ఆత్మ యొక్క “తీవ్రత” కలి-యుట వలన వచ్చిన స్థితులు ఈ క్రింది విధముగా నున్నవి.

1) ఇక్కల్ట్ (సంపూర్ణ స్తబ్దత) అసత్ (inactivity) 2) అక్కల్ట్

4) వంధ్యా పుత్రభావము – గొడ్రాలు యొక్క కొడుకు పరస్పర విరుద్ధ భావము ప్రాణమునకు విద్యుత్ శక్తి ఉన్నట్లు గుర్తించిరి.

5) విశ్వము అనంత ప్రణా, అనంత శక్తి అనంత ఆకాశము కలిగి ఉన్నది. శక్తి ప్రమాణము –లను, ఆకాశ విభజనను చెప్పలేదు.

(సంపూర్ణ తీవ్రత సత్య పదా–ర్థపు తీవ్రత (activity). ఇవి రెండూ విడివిడి స్థితులు.

3) Gas Air, 4) Spirit అదృశ్య స్థితి గ్రాహ్యము కాని స్థితి. 5) బిందు స్థితి గ్రాహ్య స్థితికి అగ్రాహ్యకి మధ్య స్థితి. 6) అణు – గ్రాహ్య స్థితి 7 పరమాణు – ఘనీభవించిన అణు కాక మిగిలినది 8 జీవ – అణు పరమాణులకు కావల –సిన చలనశక్తి. ఇవి అన్నియు స్తబ్దత తీవ్రతలతో కూడి ఉన్నవియే. ఇవి అన్నియూ long livery science తో సమానము కావు.

5) Energy లక్షణములు.

1) ఎనర్జీలో కూడా లెవెల్స్ కలవు. Energy ఆత్మ యొక్క అధిక ప్రమాణ స్థితి ఆవరణలో ఏర్పడి ఆత్మ యొక్క అతి తక్కువ ప్రమాణ స్థితి ఆవరణ



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 20

వరకు వ్యాపించినది. వాటి ప్రమాణములను sroth, srowth, vaise, wartz, mekaing. Energy కి చలనము కలదు. ప్రమాణము ప్రకారము వాటికి వంద వేల boarders అంచులు కలవు. Space ఎనర్జీని absorb చేసుకుంటుంది. Ether లక్షణములు : ఈథర్ అంటే ప్రకాశము ప్రకాశించునది. ఆత్మ ఆకాశము అను ప్రకాశమును విడుదల చేయును. ఇది ఆకాశ తన్మాత్ర పంచ భూతములతో మొదటిది. మూల ప్రకృతి అత్యంత సూక్ష్మ స్థితి. దీనిని cosmic wat అంటారు. దీనిలో ప్రాణము ప్రవేసించును. పంచ భూతముల అన్నింటిలో ప్రాణము అంతర్ భూతముగా

6. Spaceను గురించి చెప్పుచూ అవకాశము ఏర్పరచునది ఆకాశము అనినారు. ఆకాశమునే spaceగా చెప్పటము జరిగినది.

ఉండును. ప్రాణ యొక్క 4 లక్షణముల ప్రవేశమును బట్టి ఈథరుకు రక రకముల లక్షణములు వచ్చును. ఏ స్పెసిఫిక్ యొక్క ప్రాణము ప్రవేశించునో దాని స్వభావము ఆ ఈథర్‌కు అబ్బును.

6) Space : ఆత్మ వేగముతో ఇక్కట్ల్‌ను తొలచి తొలచినచోట తను ఉన్నందువల్ల space ఏర్పడుతుంది. ఆక్రమణ నుండి ఉపసంహరించుకొనిన space ను మరల ఇక్కట్ల్‌తో పూడ్చబడుతుంది. సత్య పదార్థము ఉన్నంతవరకు అది సత్యము. దేనినుండి అది, దాని ప్రత్యాన్మాయములు ఉపసం హరించబడునో ఆ ఆవరణ అసత్యము అగును. పరమాత్మ విభూదులు అన్ని సంపూర్ణ–ముగా ఉపసంహరించు కొనబడనంతవరకు అనగా



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 21

దృక్ దృశ్యము ఉన్నంతవరకు అది సత్యమే. స్పేస్ ఉన్న ఆత్మ ప్రమాణమును బట్టి ఆ స్పేస్ ప్రమాణము నిర్ణయించ–బడుతుంది. ప్రతి లెవెల్‌లో స్పేస్ కలదు. స్పేస్‌కు సొంత existence లేదు. స్పేస్ ఉన్నది అనగనే దానికి కూడా గ్రాహ్య స్థితి కలదు. పరమాత్మ లేక ఆత్మ తన ప్రకాశమును ఉపసంహరించుకొనునంత వరకు తన వలన ఏర్పడిన స్పేస్ అనంతముగా నిరంతరము వ్యాపకత్వముతో నుండును. పరమాత్మ నుండి ఉద్భవించి ప్రసరించుట నిరంతరాయముగా సాగుచునే యుండును. ఆండ పిండ బ్రహ్మాండములకు మూలము అయిన ఆత్మ తత్వము తన లోపలి ఆవరణను బయటి ఆవరణను నిరంతరము తన

ఉచ్వాశ నిశ్వాశలతో నింపుచునే ఉండును. ఒక స్పెసిఫిక్ స్పేస్ లోపల అదే స్వభావ ఇంకొక స్పేస్ ఆత్మ ప్రమాణ భేదమును బట్టి ఉండును. స్పెసిఫిక్ బయట వివిధ భిన్న స్వభావ వెలుగుల మిళిత స్థితులతో గ్రంధులు ఏర్పడినవి. ఇప్పటివరకు విశ్వ ప్రణాళికతో పురోగతి చెంది ఏర్పడవలసిన ఈశ్వర స్థితులకు ఈ నూతన యోగ ప్రమేయముతో ఏర్పడవలసిన ఈశ్వర స్థితికి చాలా భేదము కలదు. అవి పూర్ణబిందు స్థితికి ఎదగలేదు. కానీ మన యోగములో పూర్ణత్వమును సాధించుటయే కాక మన మూలము అయిన ఆది ఆత్మ అత్యధిక ప్రమాణ స్థితి ప్రమేయముతో ప్రక్షాళన సత్య నిత్య అమృత రూప నిర్మాణము జరుగును.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 22

| | |
|---|---|
| 7) హృదయమున 4th dimen-tion లో “దహరం అను నాడి అది పది నాడులుగా వ్యాప్తి చెంది ప్రతి శాఖ మరల పది శాఖలుగా అయి మొత్తము నూరు శాఖలుగా అయినది. ఈ నూరు శాఖలలో ప్రతి శాఖ 72000 శాఖలుగా విభజింపబడినది. అనగా ఒక మానవ రూపములో గల నాడులు 72 లక్షలు. ఇవన్నియు శరీరమంతటను వ్యాప్తి చెంది ఉండును. మొదటి దహరం అను నాడిలో ప్రవహించు బ్రహ్మ విభూతి అయిన ప్రాణము మొత్తము 72 లక్షల నాడులలో ప్రవేశించి పరమాత్మ ప్రతి మానవుని నడుపుచున్నది. | 7) మన యోగములో మానవునికి గల వంద శరీర-ములను వాటిలో పనిచేయు ప్రపంచ స్థితులను వాటి వలన ఏర్పడిన నాడులలో ప్రాణ ప్రవాహ వేగమును, విద్యుత్ యొక్క ధన రుణ ధృవ cyclic change యొక్క వేగమును తెలిపినది. |
| 8) మన శరీరము భూతాత్మ, అంతరాత్మ అను రెండు భాగములుగా నున్నది. భూతాత్మ ఇంద్రియముల ద్వారా కర్మను చేయుచు జన్మ పరంపరలో | 8) మన శరీరము individuality and personality అను రెండు భాగములుగా నున్నది. పర్సనాలి-టీ జన్మజన్మకు మారుచుండు-ను. ఇండివిడ్యువాలిటీ |

చిక్కుకొనును. అంతరాత్మ
భూతాత్మ చేయు పనులకు
ప్రమేయ రహితముగా నుండి
దానికి కావలసిన పోషకములను
అందించును.

9) ఘటాకాశము, ఆకాశములో
చేరునట్లు ఆత్మ పరమాత్మలో
చేరుట మోక్షము అంటారు.

10) నేను కర్తను కాను, భోక్తను
కాను, సుఖ దుఃఖములను
అనుభవించు వాడను నేను
కాను, అను భావము
ఎప్పుడు ఏర్పడునో అప్పుడు
ఆ సాధకుడు జీవన్ముక్తుడు
అగును. మరి ఉపాధులన్నీ
క్షయించి ప్రారబ్ధము నశించి
నప్పుడు దేహము వదలి
పరమాత్మలో లీనమగును.
ఇదియే విదేహ ముక్తి.

స్పెసిఫిక్ యొక్క లక్షణము.
స్పెసిఫిక్ ఆవరణ నుండి ప్రపం
-చ ప్రమేయమును తీసివేసిన
స్వంత స్వభావము మిగులును.

9) ఘటము పూర్ణ కుంభముగా
నున్న ఘటములో స్వఆకాశ
-ముతో నింపుటయే ఈ యోగ
లక్ష్యము.

10) నా ఈ పరిస్థితికి నాయొక్క
మూలములోని అసంపూర్ణత్వమే
కారణము. నా సిష్టము అయిన
స్థూలము నుండి అది ఆత్మ
వరకు గల విశ్వ ప్రమేయ
స్థితులను సమూలముగా
తొలగించుకొనుటకు, సంపూర్ణ
త్వమును పొందుటకు, నేను ఈ
యోగమును చేయుచున్నాను.
నేను దీనివలన నిత్య పూర్ణ
మానవుడను అగుదును, అను
నిశ్చిత భావముతో ఈ యోగము
చేయవలయును. ఈ యోగము
చేయుట వలన నాలోని "me"
మా సంపూర్ణ సిస్టంలోని "we"



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 23

11) ఉపనిషత్‌లలోని రహస్య-
ములను ఉపదేశించుటకు
పరమాత్మ యందు, గురువు
యందు శ్రద్ధ, భక్తి ఉన్నవారికి,
సేవా భావము ఉన్నవారికి,
శిష్యులకు, సుపుత్రులకు,
సదాచారులకు, నిష్ఠ గలవారికి,
మేధావులకు, వాక్కు మనస్సు
నందు, మనస్సు వాక్కు నందు
స్థిరముగా నున్నవానికి, భక్తి జ్ఞాన
ముల ద్వారా పరమాత్మతో
యోగ స్థితిని పొందగోరు
వానికి, మొదలగు వారిని బాగుగా
పరీక్షించి అందులో యోగ్యులైన
వారికి బోధించవచ్చును.
అల్ప జ్ఞానులకు, యోగి కాని
వారికి, అప్రియవాదికి, బాగుగా
ఎరుగని వానికి, కనీసము
సంవత్సరము పాటు నిరీక్షణములో
లేనివానికి బోధించరాదు.

గా మారగలదు అను విశ్వాస
ముతో ఈ యోగము
చేయవలెను.

11) భక్తి, జ్ఞానము అక్కర
లేదు. సంపూర్ణ విశ్వాసముతో
చెప్పినట్లుగా చేయుట మాత్రము
చాలును. మానవులందరు ఈ
యోగమును చేయుటకు అర్హులే.
కొద్దోగొప్పో తేడాతో అందరూ
సమానులే. ఈ యోగము
చేయుటకు కావలసినవి
obedience, punctuality,
sincerity. వయస్సు అర్హత
కలదు. భార్య భర్త అనుమతి
తీసుకోవాలి. కుటుంబ పోషణకు
సరిపడా ఆస్తి ఆదాయము ఉన్న
వారై ఉండాలి. యోగ
లక్ష్యము తన లక్ష్యమై
ఉండాలి.

బ్రహ్మలోకము సత్యలోకము. పరబ్రహ్మము నిరామయుడు, నిరాకారుడు, నిర్గుణుడు. మోక్షప్రాప్తితో పరబ్రహ్మములో ఐక్యమై individuality ని identity ని పోగొట్టుకొనుట వలన స్వాతంత్రము రాదు. అందువలన పరమాత్మ నిర్మిత ఈ యదార్ధ జగము సాధకుని మానసిక దౌర్భల్యము లేక మానసిక వ్యాధితో ఈ జగత్తు మిధ్య అనుట సమంజసము కాదు. సర్వాంతర్యామిగా సూక్ష్మస్థితి నుండి మహాస్థితి వరకు పరమాత్మ అంతర్భూతముగా నుండి నడిపించుచున్న ఈ దృశ్య జగత్తును మిధ్య అనిన అందు పరమాత్మ ఉండుట కూడా మిధ్యయే అగును.

కాలాతీత పరబ్రహ్మమును చేరుట వలన తృప్తి రాదు. అమృత రూపమును పొందుటయే తృప్తినిచ్చును. అందులకు కాలపరిధిలోని సత్య స్థితిని చేరవలయును. చలనముతో గల సారూప్య స్థితి ఉన్నచోట కాలము ఉండును. కోటానుకోట్ల అనంత బ్రహ్మ స్థితులు ఉండి వాటికి చలనము ఉండి చలించుటకు అనంత జగత్తు ఉన్న స్థితిని olidere and occidere చేయుట ఈ యోగ లక్ష్యము.

ఈ సృష్టిలో మనము గమనించు స్థూలము తప్ప మిగిలిన అన్ని భూతములతో కూడి ఉన్న అన్ని స్థితులు వ్యాపకత్వమును కలిగి ఉన్నవి. తనదైన స్థూల శరీరము అను limit ఇంకొకదాని కంటే ఏ విధముగా ప్రత్యేకముగా నున్నదో అదే విధముగా ఈథరిక్ శరీరము తనదైన ప్యూర్ ఈథర్‌తో ఒక limit గా ఉండి తన ప్రత్యేకతను స్వభావము (individuality) గల శుద్ధి చేయబడిన స్వంత ఈథరిక్ శరీరములను ఏర్పరచుట ఈ యోగ లక్ష్యము.

ఇప్పటివరకు చెప్పినవన్నియూ మన యోగ శాస్త్రమును స్థూలముగా పరిశీలించి చెప్పినవి. సూక్ష్మముగా చూచిన ఇంకా ఎన్నో విషయములు కలవు. ఇవి అర్ధము చేసుకొనుట చాలా కష్టము.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 24

# అవగాహన సదస్సు 11-5-2008

అనుకొన్న విధంగా సదస్సు పిడుగురాళ్ళ యోగా స్కూలులో 11-5-08 ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం జనరలు ప్రేయరు వరకు జరిగింది. 9 గం॥లకు ఇతర గ్రామాల నుండి వచ్చిన నలుగురితో మొదలై 12 గంటల, సమయానికి 12 మందితో సాగింది. లోకల్ సాధకులతో 30కి చేరింది. నిరాశాజనకంగా మొదలైన సదస్సుతో డీలాపడి ఇంతటితో ఈ సదస్సుల నిర్వహణ నిరుపయోగమని భావించినప్పటికి ఆ తరువాత చేరిన వారి ఆసక్తి, వారి అవగాహన, వివరణ విన్న తరువాత నిర్వహణకు సర్వశ్రీ జె. నారాయణమూర్తి, ఆర్.ఎస్.పి. శాస్త్రి గార్లు వారి అభిప్రాయాన్ని మార్చుకొనడం జరిగింది. అధికమైన ఎండలు గూడా ఆసక్తి గల కొందరిని అడ్డగించి యుండవచ్చని అభిప్రాయం కూడా కలిగింది. అందువలన ఈ సదస్సులను కొనసాగించవలెనని వారు నిర్ణయం తీసుకొన్నారు. ఇతర యోగాలకు మన యోగానికి ఉన్న తేడా వివరంగా తెలియ చెప్పారు. వేద విజ్ఞానానికి అందని విషయాలను లోతుగా మాస్టరుగారు పరిశీలించి వివరించినట్లు చెప్పారు. దీనికి సంబంధించి వివరణాత్మక వ్యాసాన్ని ఈ జర్నలులోనే ప్రచురించడం జరిగింది. తదుపరి సదస్సు మాస్టర్ ఎం.ఎన్.గారి జయంతి 24-8-08 తేదీగా నిర్ణయించడం జరిగింది. సదస్సు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం జనరలు ప్రేయరు వరకు కొనసాగుతుంది. ఇంకా వివరాలు కావలసిన వారు శ్రీయుతులు జె.నారాయణ మూర్తి, సెల్ : 98495 22671, ఆర్.ఎస్.పి.శాస్త్రి, సెల్ : 9704173008 గార్ల నుండి పొందవచ్చును.

మాస్టరు నోట్సులో ఏమున్నదన్న విషయాన్ని నారాయణమూర్తి గారు వివరించారు.